జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## దిన్నెపాడు గ్రామం లో ప్రజలు,కార్యకర్తలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రంన్యూస్ అక్టోబర్ 11**

లక్కిరెడ్డిపల్లెమండలందిన్నెపాడుగ్రామంనరసింహారాజుగారిపల్లెలో శనివారం ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలతో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు.

ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా, ప్రేమానురాగాలతో పేరుపేరునాపలకరించి వారి కష్టాలను తెలుసుకున్నారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని ఆయన కార్యకర్తలను కోరారు.

నామకరణం కార్యక్రమంలో...

దిన్నెపాడుగ్రామంనరసింహారాజుగారిపల్లెలోసూరపురాజు మధుసూధన్ రాజు, దేవీ ల కుమారుడి నామకరణం కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గజేంద్రా రెడ్డి, నరసరాజు, నాగరాజు,వెంకటరమణ రాజు,సుబ్బరాజు,విజయరామరాజు,లక్ష్మిరాజు, వెంకటేశ్వర రాజు, శ్రీరామరాజు,పవన్,గుణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రాగెడ్డ గ్రామంలో ‘అది కర్మ యోగి అభియాన్ ఆది సేవ కేంద్రం’ కార్యక్రమం.

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్ తేది 11**



అల్లూరి జిల్లాలోని కొయ్యూరు మండలం, బట్టపనుకుల పంచాయతీ పరిధిలోగల కాట్రాగెడ్డ గ్రామంలో ‘అది కర్మ యోగిఅభియాన్ ఆది సేవ కేంద్రం’ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి సంతోషి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి అవసరమైన సదుపాయాలు, ఐటీడీఏ నుంచి లభించే ప్రయోజనాలు తదితర అంశాలపై వివరణాత్మక అవగాహన కల్పించారు.

అలాగే ‘ఆది కర్మ యోగి’ కార్యక్రమం యొక్క ఉద్దేశాలు, ప్రజలకు సమకూరే ప్రయోజనాలను విశదీకరించారు. సమావేశంలో సర్పంచ్ దేశరిగిరి బాలకృష్ణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధి,హక్కుల అవగాహనపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపులు నియంత్రించాలి

**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్**



అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల మహాసభ శనివారం కామ్రేడ్ చింతపల్లి పాపారావు భవనంలో సంఘ అధ్యక్షురాలు కైలే స్వరూప అధ్యక్షతన జరిగింది.

ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షురాలు ముళ్ళపూడి కీర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, చిన్న పిల్లల పై మానభంగాలు పెరిగాయని దీనిని అరికట్టడం లో కూటమి ప్రభుత్వం విఫలమైంది అని విమర్శించారు. అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ ద్వారా రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకి నెలకు రూ1500/- లు ఇస్తామన్న హామీ నేటికీ అమలు చేయలేదని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్య విక్రయం విచ్చలవిడిగా జరుగుతుందని దానిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, కళ్ళం రాంబాబు పాల్గొని మాట్లాడి సంఘీభావం తెలియజేశారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులుగా సిహెచ్ వి లక్ష్మి, కైలే స్వరూప మరో ఏడుగురితో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. తొలుత మహాసభ ప్రారంభ సూచకంగా సంఘ పతాకాన్ని నాయకులు మల్లేశ్వరి ఎగరేశారు.

ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మల్లంపల్లి జయమ్మ, బుద్దవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చెరగని ప్రజాధారణ పొందిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్ తేది11**

అల్లూరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం మాత్రమే కోల్పోయిందని,రాష్ట్ర ప్రజల హృదయాల్లో ఆధరణ ఇసుమంతైన కూడా కోల్పోలేదని విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రీమల గంగాధర్(గంగన్న) అన్నారు.అధికారం కూటమి చేపట్టి వైసీపీ ఓటమిపాలైన ప్రజలా ఉద్దేశ్యంలో గెలుపు వైసీపీదేనని,ప్రజాధారణ కలిగిన ప్రజా నాయకుడు 2029లో వైసీపీ ఒంటరిగానే వస్తుందని,జగన్మోహన్ రెడ్డి తప్పకుండ అధికారం చేపట్టబోతున్నాడని,తక్కువలో తక్కువగా దాదాపు 15సంవత్సరాల వరకు అధికారంలో ఉంటాడని ఆశభావం వ్యక్తం చేసారు.ఎవరు విమర్శలు చేసిన, అవమానించిన మేము తల దించుకోవలసిన అవసరం లేదని అన్నారు. నర్సీపట్నంలో నిర్మితమౌతున్న మెడికల్ కాలేజీ నిజ నిర్ధారణకు జగన్మోహన్ రెడ్డి వచిన్నపుడు ఆయనను చూడడానికి వచ్చిన ప్రజల యొక్క అభిమానం, ఆప్యాయతలు అడుగడుగున బ్రహ్మారధం పట్టారని,వైసీపీ గెలుపుకు ఇవే నిదర్శనమని ఆయన అన్నారు.

## రైతులుకు ఉచితంగా పండ్లు మెక్కలు పంపిణీ

**కుందుర్పి, అక్టోబర్ 11 జన సముద్రం న్యూస్:**




మండల కేంద్రమైన కుందుర్పిలో కుసుమ గిరి రైతు సంఘం వారి ఆధ్వర్యంలో రైతులకు ఉచిత పండ్ల మొక్కలు పంపిణీ చేయబడును అని నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.ఒక ఎకరాకు 72 మామిడి, 40 మహాగని,18 ఎర్ర చందనం 4 కొబ్బరి మొక్కలు పంపిణీ
చేయబడును అని వివరించారు.

తద్వారకుందుర్పి,సెట్టూరు,కంబదూరు,బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, పరిధిలో ఉన్న రైతులుకు పంపిణీ చేయబడునని పేర్కొన్నారు.కాగా ముఖ్యంగా నీటి సౌకర్యం కలిగిన రైతులు పట్టాదారు పాస్ బుక్ , ఆధార్ కార్డు జిరాక్స్ నకలు కాపీలను తీసుకొని రావాలని కోరారు. ఈ క్రమంలోని అలాంటి రైతులు కుసుమగిరి రైతు సంఘం కుందుర్పి కార్యాలయం వద్ద మీ యొక్క పేర్లు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు . ఫలితంగా మీ పేర్లను మా కార్యాలయంలో నమోదు చేసుకొని, రేపటి నుండి మొక్కలు పంపిణీ చేయబడునుని చెప్పారు. ఆసక్తి కలిగిన రైతులు కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కార్యాలయం భం భం బాబా ఆశ్రమం ఎదురుగా కలదన్నారు. మరిన్ని పూర్తి వివరాలుకు 7013699541 చరవాణీ నంబరును రైతులు సంప్రదించండని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి : యార్లగడ్డ

**గన్నవరం నియోజవర్గం జన సముద్రం ప్రతినిధి సురేష్**



ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు.

విజయవాడ రూరల్ మండలం పాతపాడు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు బోధించడం లేదంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించిన యార్లగడ్డ తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని విజయవాడ రూరల్ ఎంఈఓ ఏ. సూరిబాబును ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, విద్యార్థులహాజరును,పరిశీలించినఆయన విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించి విచారణ నివేదికను ఎమ్మెల్యే వెంకట్రావ్కు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల హాజరు పెంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని, ప్రతి ఒక్క విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

గన్నవరం నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. తమ పిల్లల విద్యావున్నతి కోసం తల్లిదండ్రులు తగిన సమయం కేటాయించాలని యార్లగడ్డ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## రైతులు పత్తిని సీసీఐ లో మద్దతు ధరకు అమ్ముకోవాలి దళారులకు అమ్మవద్దు

### - ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి



**ఎల్కతుర్తి అక్టోబర్ 11 జనసముద్రం :**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో రైతులు పత్తిని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ద్వారా సిసిఐ కి మద్దతు ధర క్వింటాల్ కు 8110 కు అమ్ముకొని లాభపడాలని ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి ఈ సందర్భంగా తెలియజేశారు. సంతాజి మాట్లాడుతూ, ఎన్నో కష్టాలను భరించి సాగు చేసిన పత్తిని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ద్వారా సీసీఐకి మద్దతు ధరకు అమ్ముకోవాలని వారు రైతులను కోరారు.